keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం, 22 నవంబర్ 2022 పేజీలు : 08

క్రికెటర్ త్రిషాకు

## ఎమ్మెల్సీ తాతా మధు అభినందనలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారత అండర్ 19 జాతీయ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైన తెలంగాణ అమ్మాయి, భద్రాచలానికి చెందిన గొంగిడి త్రిష జాతీయ మహిళా క్రికెట్ జట్టులో చోటు సాధించడం పట్ల ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ హర్షం వ్యక్తం చేశారు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో 5 టీ20ల సిరీస్ కోసం భారత మహిళల క్రికెట్ సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసిన జట్టులో త్రిష చోటుదక్కడం గర్వకారణమన్నారు. తెలంగాణ నుంచి మహిళా క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ తర్వాత భారత జట్టులో స్థానం దక్కించుకొన్న క్రీడాకారిణిగా త్రిష అరుదైన ఘనత సాధించిందన్నరు. ఇలాంటి మరిన్ని విజయాలు సాధించాలని, రానున్న టోర్నమెంట్స్ లో ఘన విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# దేశ ఐక్యతకు

# బీజేపీ పెను ప్రమాదం

### సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

- దేశ ఐక్యతకు బీజేపీ ప్రమాదం
- లౌకిక శక్తులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- రాజ్యాంగ ధర్మాలనూ మార్చేందుకు కుట్ర
- కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం
- దక్షిణ తెలంగాణలోని నీటి వనరులపైనా దృష్టి పెట్టాలి
- ఎన్నికల పొత్తులకు సమయం ఇంకా రాలేదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం






ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ బ్యూరో

దేశ ఐక్యతకు బీజేపీ ప్రమాదకరంగా పరిణమిం చిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. లౌకిక శక్తులు దీనిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగ ధర్మాలనూ మార్చి మను ధర్మాన్ని ఆచరణలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోం దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగు తాయన్నారు. ఖమ్మం సుందరయ్య భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మునుగోడు ఎన్నికల అనంతరం ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశాల్లో చర్చించిన అంశాలు, భవిష్యత్ ప్రజా ఉద్యమాలను మీడియాకు వివరించారు. దేశంలో బీజేపీ భావజాలం, విషసంస్కృతి విస్తరించే ప్రమాద ముందన్నారు. లౌకికశక్తులు దీన్ని ఎదుర్కొనేందుకు ప్రజాచైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మధ్యయుగాల నాటి అభివృద్ధి, చాతుర్వర్ణ వ్యవస్థ అమలుకు అడ్డుగా ఉన్న రాజ్యాంగ ధర్మాలను సైతం మార్చేందుకు పూనుకుం టోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ప్రైవేటీకరణ దిశగా ఆర్థిక వ్యవస్థ నడిపిస్తున్న తీరును ఖండించారు. పౌరసత్వ సవరణ, ప్రతిపక్షాల అణచివేత, రాష్ట్రాల హక్కులను హరించేలా బీజేపీ విధానం ఉందన్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అనుసరిస్తున్న విధానాలు– ప్రజలకు జరుగుతున్న నష్టాలను సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అపరిష్కృత సమస్యలపై ఉద్యమిస్తామని తెలిపారు. పోడు భూముల విషయంలో చట్టప్రకారం సర్వే నిర్వహిం చాలని సీఎం దృష్టికి తీసుకెళ్ళా మన్నారు. ఎఫ్ఆర్సీలు, గిరిజన, రెవెన్యూ శాఖలను విస్మరించి అటవీశాఖకు సర్వే బాధ్యతలు అప్పగించడం సరికా దన్నారు. పొజిషన్ లో ఉన్న ప్రతిఒక్కరి భూమి సర్వే చేయాల న్నారు. వలస ఆదివాసీలకు హక్కు లేదనడం సరికాదన్నారు. వలస ఆదివాసీలను నక్సల్స్‌గా చిత్రీక రించడం తగదన్నారు. అర్హులందరికీ పట్టాలివ్వాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికుల వేతన జీవో సవరిం చాలని డిమాండ్ చేశారు. 1998, 2008 డీఎస్సీ అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. స్పౌజ్ సమస్యను పరిష్కరించా లన్నారు. ధాన్యం కొనుగోళ్ళ జాప్యాన్ని నివారిం చాలన్నారు. పంటలపై తామర నల్లి ప్రభావం మళ్లీ ప్రారంభ మైందని, నివారణ చర్యలు తీసుకోవా లన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు నత్తనడకన కొనసాగు తున్నాయని, ఇలాగే నిర్వహిస్తే ప్రాజెక్టు పూర్తయ్యేం దుకు 40 ఏళ్లు పడుతుం దన్నారు. దక్షిణ తెలంగాణలో నీటి వనరులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. ఎన్నికల సమయంలోనే పొత్తులపై నిర్ణయం ఉంటుందన్నారు. బీజేపీ వ్యతిరేక పోరాటంలో లౌకిక, జాతీయ, ప్రాంతీయ పార్టీలను కలుపుకు పోతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, వై.విక్రమ్ పాల్గొన్నారు.

క్రికెటర్ త్రిషాకు

## మంత్రి పువ్వాడ అభినందనలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారత అండర్ 19 జాతీయ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైన తెలంగాణ అమ్మాయి, భద్రాచలంకు చెందిన గొంగిడి త్రిష జాతీయ మహిళా క్రికెట్ జట్టులో చోటు సాధించడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో 5 టీ20ల సిరీస్ కోసం భారత మహిళల క్రికెట్ సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసిన జట్టులో త్రిష చోటు దక్కడం గర్వకారణమన్నారు. తెలంగాణ నుంచి మహిళా క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ తర్వాత భారత జట్టులో స్థానం దక్కించుకొన్న క్రీడాకారిణిగా త్రిష అరుదైన ఘనత సాధించిందన్నరు. ఇలాంటి మరిన్ని విజయాలు సాధించాలని, రానున్న టోర్నమెంట్స్ లో ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రగతిశీల జీపీ వర్కర్స్ యూనియన్ మహాసభలను

## జయప్రదం చెయ్యండి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లాలో 589 గ్రామపంచాయతీలో సుమారు 2000 మంది పైగా పార్శుద్ధ కార్మికులు వారితో పాటు నీటి సరఫరా విద్యుత్తు లైన్లో బిల్లు కలెక్టరు తదితరులు పనిచేస్తున్నారు గ్రామపంచాయతీ అంటే ప్రభుత్వమే అని భావిస్తున్నారు గ్రామాన్ని శుభ్రం చేస్తూ పనిచేస్తున్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో వాళ్ల వేతనాలపై పోరాటాలు నిర్వహించ ుకోవడానికి ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభ నవంబరు 27న ఆదివారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది గ్రామపంచాయతీ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కే శ్రీనివాస్ కోరినారు. సోమవారం ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం లోని గ్రామపంచాయతీ వర్కర్స్ మహాసభను జయప్రదం చేయాలని అన్ని గ్రామాల్లో కరపత్రం ద్వారా ప్రచారం నిర్వహించడం జరిగింది అనంతరం ఐఎఫ్టియు జిల్లా నాయకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు ఇచ్చిన విధంగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా 30శాతం పిఆర్సి అమలు చేస్తామన్నా కేసీఆర్ తన మాటలు నిలబెట్టుకోవాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నా కార్మికులను వారికి సామాజిక భద్రత కల్పించాలని పని భారం తగ్గించి అదనం సిబ్బందిని తీసుకోవాలని జీవో నెంబర్ 60 అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని కావున ఈ మహాసభల్లో అనేక విషయాలు చర్చించి భవిష్యత్తు కార్యక్రమం రూపొందించుకొని గ్రామపంచాయతీ వర్కర్స్ పని భద్రత కోసం వేతనాలు పెంచడం కోసం కార్మికులహక్కుల కోసం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆ వెలుగులో మహాసభలో చర్చలు ఉంటాయని కావునజిల్లా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జి నారాయణ సైదులు మరియు బీమా నాయక్ రవి నరేష్ అంజలి సుజాత తదితరులు పాల్గొన్నారు.

### టీఎస్ యూటీఎఫ్

# జిల్లా కమిటీ ఏకగ్రీవం

**జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నాగమల్లేశ్వరరావు, నాగేశ్వరరావు తిరిగి ఎన్నిక**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఈనెల 20న వైరాలో జరిగిన జిల్లా 5వ మహాసభలలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా జీ.వి. నాగ మల్లేశ్వర రావు పారుపల్లి నాగేశ్వరరావు లు ఎన్నికైనట్లు తెలిపారు. వారితోపాటు 103 మందితో జిల్లా కమిటీని, 17 మంది ఆఫీస్ బేరర్స్ ను, ఐదుగురు ఆడిట్ కమిటీని, 32 మంది రాష్ట్ర మహాసభ ప్రతినిధుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా బుర్రి వెంకన్న, యూసఫ్ సైదా, కోశాధికారిగా వల్లంకొండ రాంబాబు, కార్యదర్శులుగా ఏ.సుధాకర్, షేక్ రంజాన్, మండవ నరసయ్య, కనగల గీత, జి ఎస్ ఆర్ రమేష్, ధర్మసోత్ నాగేశ్వరరావు, కల్లూరి శ్రీకాంత్, పెనబాక సురేష్, కోలేటి నిర్మలకుమారి, వల్లభనేని వెంకట రామారావు, బానోత్ రామదాస్, షేక్ నాగూర్ వలి ఎన్నికయ్యారు. ఆడిట్ కమిటీ కన్వీనర్ గా శ్రీకాకుళం సతీష్, సభ్యులుగా రావెళ్ల అరవింద్ కుమార్, నారపోగు సుధాకర్ రావు, అనుమోలు కోటేశ్వరరావు, కొప్పుల శ్రీనివాసరావు ఎన్నికైనట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభ ప్రతినిధులుగా వీరితోపాటు చావ దుర్గ భవాని, బండి నరసింహారావు, షేక్ మహబూబ్ అలీ, షేక్ ఉద్దండు షరీఫ్, గుగులోతు రామకృష్ణ, చెరుకూరి సుభాషిని, కట్టా పద్మ, మేకల శ్రీదేవి, పి.ప్రశాంతి, తదితరులను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలియ జేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఆధ్వర్యంలో బుర్రి రాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించిన అనేక తీర్మానాలను మహాసభలో ఆమోదించినట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

### పేద పిల్లల చదువులపై

# ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆగ్రహం**




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు కోరేది ఉపాధ్యాయుల కోసం కాదని పాఠశాలల నిర్వహణ మెరుగుదలకు, అందులో చదివే విద్యార్థుల బాగు కోసమేనని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం, పాఠశాలల సమస్యలను గాలికి గాలికి వదిలేసినట్లు ఉందని తీవ్రంగా స్పందించారు. ఈరోజు ఖమ్మం యూటీఎఫ్ భవన్లో పత్రికలు, మీడియా వారితో మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు చేపడుతామని ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సాక్షిగా రెండుసార్లు ప్రకటించి కూడా అమలు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి, విద్యారంగం పట్ల పట్టింపు లేని తనానికి నిదర్శనం అన్నారు. పాఠశాలలలో హెడ్మాస్టర్ పోస్టులులేక, సబ్జెక్టు టీచర్ పోస్టులులేక ప్రభుత్వ పాఠశాలలలో చదివే పేదల పిల్లలు నష్టపోతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు చేపట్టాలని, ఆలోగా తాత్కాలిక ప్రాతిపదికన సత్వరమే విద్యా వాలంటీర్లను నియమించాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాలలలో స్కూల్ అసిస్టెంట్ స్థాయి పోస్టులు ఉండాలనే విధానం మేరకు పండిట్స్, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను గత ఆరు సంవత్సరాల నుంచి అప్డేట్ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని, ఈనాటి వరకు వాటిని పాఠశాలలకు కేటాయించడం గానీ, ప్రమోషన్ ద్వారా భర్తీ చేయడం కానీ చేయలేదన్నారు. అదేవిధంగా కోవిడ్ నేపథ్యంలో పాఠశాల పారిశుధ్యం, పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాల్సిన ప్రభుత్వం దానిని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు అప్పగించి చోద్యం చూస్తుందన్నారు. చాలా పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ లేక అపరిశుభ్ర వాతావరణ నెలకొందని, పాఠశాలకు తక్షణం సర్వీస్ పర్సన్స్ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో 9 సంవత్సరాల క్రితం కొన్ని సంక్షేమ హాస్టల్స్ ను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేశారు. ఈనాటి వరకు ఖమ్మం జిల్లాలో ఉన్న ఆరు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ కూడా మంజూరు చేయలేదన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం చాలా మంచిది. దానికి నిధులు కేటాయించకపోవడం వల్ల ఎక్కడా పనులు పూర్తి కావడం లేదని, పాఠశాలలలో మౌలిక వసతులు సమకూరలేదని అన్నారు. అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేసి మొదటి దశ స్కూల్స్ అన్నింటిలో పనులు పూర్తి చేసి, రెండవ దశను కూడా ప్రారంభించాలన్నారు. విద్యార్థులకు ఇంకా కొన్ని పాఠ్య పుస్తకాలు అందలేదని, యూనిఫామ్ బట్టలు రెండు జతలు ఇవ్వలేదని, పాఠశాలకు ఇవ్వాల్సిన గ్రాంట్స్ నాలుగు నెలలు గడిచినా ఇవ్వకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా చొరవ తీసుకొని బడులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, పేద విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గ భవాని, జిల్లా నాయకులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, బుర్రి వెంకన్న, వల్లం కొండ రాంబాబు, షేక్ రంజాన్, భానోత్ మంగీలాల్, రామారావు, సతీష్ నవీన్, వాసం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### మురళీమోహన్ రావు మృతికి

## ఎమ్మెల్సీ తాతామధు సంతాపం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ బ్యూరో**

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఇలపావులూరి మురళీ మోహన్‌రావు హఠాన్మరణం పట్ల ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సంతాపం తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచన విధానాన్ని బలంగా సమర్థించిన ఇలపావులూరి వివిధ పత్రికల్లో వ్యాసాలు, ఫేస్ బుక్ పోస్టుల ద్వారా కూడా ఇదే విషయాన్ని బలంగా చెప్పేవారని వారు అన్నారు. తెలంగాణ ప్రజల శ్రేయోభిలాషిగా తెలంగాణ వాదాన్ని వినిపించిన కాలమిస్ట్ ఇలపావులూరి మురళీ మోహన్‌రావు అని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గుర్తుచేసుకున్నారు. ఇలపావులూరి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## క్రికెటర్ త్రిషకు నామ అభినందన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారతఅండర్-19 మహిళా క్రికెట్ జట్టులో తెలంగాణ నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన యువతికి చోటు దక్కడం పట్ల టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో యువతిని అభినందించారు. భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష ను ఈ సందర్భంగా నామ ప్రత్యేకించి, అభినందించి, త్రిష ఎంపికపై నామ ఆరా తీశారు. ఈనెల 27 నుంచి న్యూజిలాండ్ ముంబాయి వేదికగా జరిగే భారత మహిళా జట్టు తరపున త్రిష ఆడబోతుండడంతో నామ త్రిషను అభినందించి, ఆశీర్వదించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పేరు ప్రతిష్టలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింతగా ఇనుమడింప జేయాలని నామ అభిలషించారు. న్యూజిలాండ్ లో జరిగే సిరీస్ లో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి, జట్టుకు విజయం చేకూరుస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

### మత్స్యకారులకు

## మంత్రి పువ్వాడ శుభాకాంక్షలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణలో చేపల పెంపకం పరిశ్రమ గా అభివృద్ధి చెందిన దరిమిలా నీలి విప్లవం కొనసాగుతోందని తద్వారా మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నేడు ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు, మత్స్య ఉత్పత్తిదారులకు సంభందిత రంగాల వారికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాయకత్వములో మత్స్యసంపదను పెంచేందుకు విశేషమైన కృషి జరుగుతుందన్నారు. కళాశాలలో ఏర్పాటు చేశారని, మత్స్య సంపద వల్ల రాష్ట్రంలోని 30లక్షల మంది మత్స్యకారులు లబ్ధిపొందుతున్నారని, ఇప్పటికే 23వేల చెరువులను జియోట్యాగింగ్ అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేసిన మిషన్ కాకతీయ ద్వారా చెరువులు అభివృద్ధి చేసి మత్స్య సంపదను ప్రోత్సహించి లక్షల కుటుంబాలకు జీవనోపాధి కల్పించారని అన్నారు. నీటి సంపదన పెంచి, వంద శాతం రాయితీతో చేప పిల్లలను ఉచితంగా ఇచ్చి, వాటిని పెంచడానికి పరికరాలను అందించి, మత్స్య సంపదనను ముఖ్యమైన ఆదాయ వనరుగా మార్చి, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతున్న సందర్భంగా మరోసారి రాష్ట్ర మత్స్యకారులందరికీ ప్రపంచ మత్స్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.







## ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్

# నూతన కమిటీ ఏకగ్రీవం

## అధ్యక్ష,కార్యదర్శులుగా సిరిపురపు సీతారామయ్య,గుండు మాధవరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టిఎస్ఆర్‌టిసి స్టాఫ్ అండ్‌వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం డిపో నూతన కమిటీ అధ్యక్ష, కార్యద ర్శులుగా సిరిపురపు సీతారామయ్య, గుండు మాధవరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మంలోని మంచికంటి సమావేశ మందిరంలో సిరిపురపు సీతారామయ్య అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో 15వ మహాసభ అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగింది. మహాసభల ప్రారంభ సూచికంగా సీనియర్ సభ్యులు బంగారు గురు బ్రహ్మాచారి ఫెడరేషన్ జెండా ను ఆవిష్కరించారు.మహాసభలో ముఖ్య అతిథిగా హాజరైన భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటియు)రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేస్తూ,ఆర్టీసీ కార్మికులందరి సమస్యల పరిష్కారం కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలందరూ పనిచేయాలని,యూనియన్ అభివృద్ధిలో,హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఉద్బోధించారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ఆత్మీయ అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, ఆర్టీసీ కార్మికుల ఐక్య పోరాటాల వేదిక సమరశీల పోరాటాల సంఘం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గుర్తింపు కాలంలో సాధించిన విజయాలను తెలిపారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్త లందరూ ఆర్టీసీ పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డిపో కార్యదర్శి గుండు మాధవరావు మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయాలు కార్మిక వర్గం నిర్వహిస్తున్న పోరాటాలను తెలియజేస్తూ ఖమ్మం డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గా నిర్వహించిన కార్యకలా పాలను, భవిష్యత్ కర్తవ్యాలను తన నివేదికలో తెలియజేశారు. కోశాధికారి గుగ్గిళ్ళ రోశయ్య గత మూడు సంవత్సరాలకు సంబంధించిన యూనియన్ అకౌంట్స్ తెలియజేశారు. మహాసభలో పాల్గొన్న ప్రతినిధు లందరూ కార్యదర్శి నివేదిక, అక్కౌంట్స్ పై చర్చల్లో పాల్గొని ఏకగ్రీవంగా ఆమోదించారు. స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో 15వ మహాసభలో నూతన కమిటీ అధ్యక్ష,కార్యదర్శులుగా సిరిపురపు సీతారామయ్య, గుండు మాధవరావు,డిపో కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా గుర్రం రామారావు, ఉపాధ్యక్షులుగా ఏ.శ్రీనివాస్, ఆర్.సునీత, సిహెచ్.రామకృష్ణ, వి.మల్లికాంబ, బందెల వీరభద్రం, కొలిపాక శ్రీహరి, జే.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా పాకాలపాటి సంపత్ కుమార్, వి.వెంకటేష్, బుడిగెం శ్రీనివాస్, సిహెచ్. విజయలక్ష్మి, హెచ్.బసవయ్య, జి.అయోధ్య, ఆకుతోట శ్రీనివాసరావు మరియు గ్యారేజ్ కన్వీనర్ గా ఎన్.వి.చారి, మహిళా కన్వీనర్ గా డి. సరిత తోపాటు మొత్తం 45 మందితో నూతన కమిటీని సభలో పాల్గొన్న ప్రతినిధులు హర్షధ్వనాలు,కరతాల ధ్వనులతో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, రీజియన్ కమిటీ అధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు తోకల బాబు, ప్రచార కార్యదర్శి పిట్టల సుధాకర్,కోశాధికారి ఎస్.కె. పర్వీన్, సహాయ కార్యదర్శి అయినాల రాంబాబు, రీజియన్ కమిటీ నాయకులు రంగా, రామారావు, డిపో కమిటీ నాయకులు గుజ్జు కృష్ణ, షేక్ నజీరుద్దీన్, జి.శాంత కుమారి, జి.సుజాత, ఎం.సీతమ్మ, మద్దెలబాబు, జె. ఉపేంద్రాచారి, ఎం.ఉపేందర్ రావు, మహమ్మద్ రంజాన్, వై.అశోక్ తదితరులు పాల్గొన్నారు.








### ఆర్టీసీ ఖమ్మం డిపో నూతన డిఎంకు


## స్వాగతం పలికిన ఎస్‌డబ్ల్యూఎఫ్



మణుగూరు డిపో నుంచి బదిలీపై ఖమ్మం డిపోలో నూతన డిపో మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ బి.శ్రీనివాస రావుని అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, డిప్యూటీ సూపరింటెం డెంట్ (ట్రాఫిక్) జి.రజిత ల సమక్షంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కమిటీ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాగతం పలికిన ప్రతినిధులతో డిపో మేనేజర్ ఆర్టీసీ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దామని, మన పని విధానమే మనల్ని సగౌరవంగా నిలుపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజినల్ అధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎస్.కె. పర్వీన్, డిపో కార్యదర్శి గుండు మాధవరావు,కోశాధికారి గుగ్గిళ్ల రోశయ్య నాయకులు బుడగెం శ్రీను, ఆకుతోట శ్రీనివాసరావు, రంగా రామారావు,జంగా వెంకటేశ్వర్లు, కొలిపాక శ్రీహరి, అనంతారం ఏసోబు, సిహెచ్.వీరయ్య పాల్గొన్నారు.

**ఆయన వయసు తొంబై పైమాటే..** కానీ మనసులోని ఆలోచనల వేగం మాత్రం ఊహాకందనంత మహావేగం... తన స్వహస్తాలతో కలియుగ దైవాన్ని నిర్మించి, హేతువాదిగా మారి ఆ దేవుని పుట్టుకనే ప్రశ్నించిన నిజమైన హేతువాది.. హేతువాది అంటే దేవుళ్లను ప్రశ్నించేవాళ్లు కాదనీ, ఎదుటి వారి నమ్మకాలపై దాడిచేసేలా, కించపరిచేలా మాట్లాడటం కాదని చాటిచెప్పే మార్గదర్శి. హేతువాదం అంటే సమాజానికి హితాన్ని బోధించడమని, సైన్స్ నేర్పిన పాఠాలను తన సరికొత్త ఆలోచనలతో ప్రజల్లో చైతన్యం నింపిన నిత్య చైతన్య శీలి..అభ్యుదయవాది..ఒక్కమాటలో చెప్పాలంటే సమాజ హితాన్ని కోరేవారే నిజమైన హితవాది అంటారాయన.. మాయ మాటలకు ప్రజలు మోసపోకుండా, గుడ్డిగా నమ్మకుండా అందులో దాగిఉన్న సత్యాలను, మర్మాలను అన్వేషించి, సైన్స్‌ను గౌరవించేలా  వివరించడమే నని అంటారు. తొంబై ఏండ్ల వయసులోనూ నేటికీ సైన్స్ పట్ల నిత్య విద్యార్థిలా నిరంతరం అధ్యయనం చెయ్యడం, సమాజ పోకడలపై తన దగ్గరకు వచ్చే వాళ్లకు వివరించి చెప్పే నిజమైన హితవాద పారశా లకు సైన్స్ మాస్టారు.. ఇంతకూ ఇన్ని లక్షణాలున్న వ్యక్తి ఎవరనేగా మీ ప్రశ్న... **ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామానికి చెందిన అంబాల నర్సయ్యకు సంబంధించిందే ఈ కథనం..** యదార్థవాది లోక విరోధి అన్న సామెతకు తగ్గట్టుగా తను హేతు వాదిగా ఎందరికో వాస్తవాలను వివరించే క్రమంలో చాలామంది ఆత్మీయులు, సన్నిహితులు, రక్తసంబంధీకులు కూడా నిజాన్ని భరించలేక తనకు దూరమ య్యారని దు:ఖ స్వరంతో వివరిస్తూ  కెరటం న్యూస్‌తో  తన అనుభవాలను నెమరువేసుకున్నారు...

-వనం నాగయ్య, కెరటం న్యూస్



# హేతువాది

## అంబాల నర్సయ్య

- దేవుని పుట్టుకను ప్రశ్నించిన హేతువాది
- 90ఏండ్ల వయసులోనూ గ్రామాభివృద్ధిపై తరగని మమకారం
- ఉన్న కొద్దిపాటి ఆస్తులను కరగదీసి గ్రామాభివృద్ధికి కృషి
- జగమంత కుటుంబాన్ని నిర్మించిన మానవతావాది
- జీళ్లచెరువు గ్రామ పునాదుల్లో దాగిన నర్సయ్య త్యాగం
- గుడి, బడి, వైద్యం కోసం అహర్నిశలు కృషి
- గ్రామం యావత్తూ త్యాగశీలి అంటూ ప్రశంసలు
- నేటికీ సైన్స్‌పై నిత్య విద్యార్థిలా అధ్యయనం..
- నేటి తరానికి నిజమైన



### ఎవరీ అంబాల నర్సయ్య..

ప్రస్తుతం అంబాల నర్సయ్య వయసు 90ఏండ్లు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు స్వగ్రామం. అంబాల పిచ్చయ్య, లక్ష్మమ్మ దంపతులకు పుట్టిన ముగ్గురు సంతానం (శాంతమ్మ, నర్సయ్య, యశోధ)లో రెండో సంతానం. కాగా నర్సయ్య భార్య నర్సమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. వారిలో సత్యనారాయణ, సుజాత, రాము, విజయభాస్కర్. చిన్ననాటినుండే అభ్యుదయ భావాలు కలిగిన నర్సయ్య కుటుంబం కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయులుగా ఉండే వారు. నేటికీ కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. తొలుత దేవుళ్లను, దేవతలను, సనాతన సంప్రదాయాలను, అమితంగా ఇష్టపడేవాడు నర్సయ్య. అందుకే జీళ్లచెరువులోని ప్రస్తుతం దక్షిణ తిరుపతిగా పేరుగడించి భక్తుల కొంగుబంగారంలా విలసిల్లుతున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఆరున్నర దశాబ్దాల కిందటే సాగిన ఈ దేవాలయ నిర్మాణ పునాదుల్లో తనశక్తిమేరకు కృషిచేశారు. దీంతో పాటు గ్రామంలోని అనేక సేవా కార్యక్రమాలు



ఒక్కరూ అంబాల నర్సయ్యను తమ కుటుంబ పెద్దగా భావిస్తుంటారు.

**నూనూగు మీసాల వయసులో ఉద్యమానికి ఉప్పందించాడు..**

నర్సయ్యకు పదిహేనేళ్ల ప్రాయం రాగానే అదే సమయంలో నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తెలంగాణ సాయుధ పోరాట దండుకు ఉప్పందించేందుకు ముందుకు కదిలిండు. నూనూగు మీసాల వయసులోనే ఓలేటి సుబ్బయ్య నాయకత్వంలో సాయుధ పోరాటంలో పాల్గొనే వారికి సద్దిమూటలు అందించాడు. నిజాం నిరంకుశత్వాన్ని నిరసిస్తూ మహోన్నతంగా సాగిన పోరుబాటలో కలిసి అడుగులు వేసిండు. చదువులో ప్రాథమిక విద్యకే పరిమితమైన సన్సయ్య తన 17వ ఏటనే నల్లగొండ జిల్లా ఉర్లుగొండ గ్రామానికి చెందిన భద్రమ్మను మనువాడి వివాహబంధంలోకి అడుగుపెట్టాడు. ఒక కుమారుడు పుట్టిన తరువాత ఆమె బాలింత రోగంతో తనువు చాలించింది. ఈ క్రమంలో ఉద్యమాల్లో చురుకుగా పనిచేసే తాను బిజీగా ఉండటంతో చిన్నవాడైన తన కుమారుని ఆలనాపాలనా చూసేందుకు ఒకరు కావాలని తలంచి కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన నర్సమ్మను వివాహం చేసుకున్నాడు. తొలినుండీ కాంగ్రెస్ కుటుంబంగా ముద్ర పడిన నర్సయ్య కుటుంబం నేటికీ అదే పార్టీలోనే ఉన్నారు.

**నిత్య పరిశోధకుడు, సైన్స్ ప్రేమికుడు**

కేవలం మూడో తరగతి మాత్రమే చదివిన అంబాల నర్సయ్య తెలుగు, హిందీ భాషల్లో అనర్గళంగా మాట్లాడతారు. నిత్యం సైన్స్ గురించి, ప్రపంచ పోకడల గురించి నిత్య విద్యార్థిలా అధ్యయనం చేస్తూ తను ఎక్కడున్నా మూఢనమ్మకాలపట్ల ప్రజలను జాగృతం



చేస్తూ ఉంటారు. సైన్స్‌ను నమ్మాలనీ, మూఢాచారాలను కాదని నిర్మొహమాటంగా ఖరాఖండి చెపుతుంటారు. ఎదుటి వారు తప్పుచేస్తే సంకోచం లేకుండా వారి తప్పును ఎత్తి చూపి, వారి తీరును ఖండిస్తారు. అందుకే హేతువాదిలా మాట్లాడటంతో తన వారు ఆత్మీయులు, స్నేహితులను, రక్తసంబంధీకులను కూడా దూరం చేసుకున్నానని ఆవేదనగా తెలిపారు. తొంభై ఏండ్ల వయసులోనూ నేటికీ ఎలాంటి బీపీ, షుగర్‌లాంటి వ్యాధులు దరిచేరకుండా తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. తన సతీమణి నర్సమ్మకూడా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటం విశేషం. సైన్స్‌ను, జాతీయోద్యమ నాయకులు, ప్రపంచలోని సైన్స్‌ను ముందుకు తీసుకొచ్చిన శాస్త్రవేత్తలు, రాజకీయాలు, కవులు, కళాకారులు, అందరికి సంబంధించిన పుస్తకాలను నిత్యం అధ్యయనం చేస్తూ ఉంటారు. గ్రామంలో పెద్ద దిక్కుగా గ్రామ అభివృద్ధిలో, నిర్మాణంలో తన పాత్ర అమోఘంగా ఉంది. ఇదే క్రమంలో ఒకప్పుడు అంటరాని తనం గ్రామాల్లో వేళ్లూనుకున్న వేళ నర్సయ్య మనుషుల మధ్య తేడాలను నిరసించాడు. మనుష లంతా ఒక్కటేనని తన ఇంట్లో అన్ని కులాల వారికి డ్రామాలు, నాటకాలు నేర్చుకునేందుకు అవకాశం కల్పించారు. ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులను ఎన్నికల్లో నిలబెట్టి తను వెనకాల ఉండి గెలిపించాడు. ఇదే గ్రామంలో సాగునీటి సంఘం అధ్యక్షు లుగా, మండల అధ్యక్షులుగా అనేక ఏండ్లపాటు పనిచే శారు. గ్రామంలోని సీతా రామ దేవాల యానికి యజ్ఞశాల నిర్మాణం కోలాట బృందంతో కలిసి ఏర్పాటు చేశారు.

## నర్సయ్య గొప్ప మానవతావాది ..



అంబాల నర్సయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం. ముక్కు సూటితనం, ఉన్నది ఉన్నట్టు చెప్పడం, ఎవరేమనుకున్నా వాస్తవాలే చెప్పడం ఆయన నైజం. మంచి మానవతా వాది. ఆయన కండ్ల ముందు ఎంత మంది పార్టీలు మారినా నమ్మిన సిద్ధాంతం కోసం నేటికీ విలువలు కలిగిన వ్యక్తి. ఇటీవల వరకూ ఆయన కష్టపడి పనిచేశారు. ఎవరిమీదా ఆధారపడకుండా కష్టాన్నే నమ్ముకుని, ఉన్నదాంటో ఎదుటివారికి పెట్టే దానశీలి. ఆయన వ్యక్తిత్వం మనందరికీ ఆదర్శనీయమే.

**- వడ్డెబోయిన నర్సింహారావు,**
**జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఖమ్మం**



## గ్రామం అభివృద్ధి చెందాలన్నదే నా తపన..

**నాకు ఊహ తెలిసిన నాటి నుండి గ్రామం అభివృద్ధి గురించే శ్వాస, ధ్యాస. గ్రామ నిర్మాణం నా కండ్లముందే జరిగింది. మొదట్లో చాలా సామాజిక రుగ్మతలుండేవి. రానురాను నా వంతుగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి, వారికి వాస్తవాల పట్ల అవగాహన తెప్పించాను. పాత నమ్మకాలను పక్కన పెట్టి, కొత్త ఆలోచనలను నిరంతరం అధ్యయనం చేయాలని చెప్పాను. కొందరు చేసిన తప్పులును ఖండించడంతో నాకు దూరమయ్యారు. మూఢ భక్తి కాదు సైన్స్‌ను అందరం గౌరవించాల్సిందే. తమ ప్రజలు నష్టపోవద్దనీ, నమ్మకాలతో మోసపోవద్దని చెప్పడం నా ధర్మం. ఇక నేటి రాజకీయాలు ఒకప్పటి రాజకీయాలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. ఒకనాడు ఏ పార్టీ జెండా పడతాడో ఆ వ్యక్తి చనిపోయేంత వరకూ అదే జెండా నీడలో ఉండేవాడు. కానీ రానురాను రాజకీయాలు వ్యాపారంలా మారాయి. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. గ్రామంలో ఆలయాలు, బడులు, గుడులు, హాస్పిటల్, రహదారులు నిర్మాణంలో నా సొంత డబ్బులు ఖర్చుచేశారు. గ్రామం బాగుపడితే చూడాలన్న తపనే నన్ను ఇలా చేయించింది. గ్రామంలో మంచి పనులు చేసే క్రమంలో నాకు అండగా నిలిచిన అందరికీ వందనాలు.**



మనుషులంతా ఒక్కటేనని చాటి చెప్పిన మానవతావాది..

ఒకప్పుడు కులమతాల మధ్య తేడాలు చూపిస్తూ నిమ్న జాతులంటూ అంటరాని వారిగా చీదరించుకునే రోజుల్లో అంబాల నర్సయ్య అభ్యుదయ వాదిగా మనుషులంతా ఒకటేనని చాటి చెప్పాడు. గ్రామంలో దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వారితో కలిసి ఉంటూ, అనేక మందికి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేందుకు ఇండ్ల స్థలాలు ఇప్పించారు. పందులను పెంచుతున్నారన్న కారణంతో ఒక సామాజిక వర్గాన్ని గ్రామంనుండి తరిమివేయాలని కొందరు పన్నాగం రచించడంతో అది తెలిసిన నర్సయ్య వారి ఆలోచనలను తిప్పికొట్టి మనుషులంతా ఒకటేననీ, వారికి గ్రామంలో ఉండేందుకు అర్హత ఉందని అడ్డుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఆయా సమాజిక వర్గాల వారు నేటికీ నర్సయ్య చేసిన మేలును తలుచుకుంటూ ఉంటారు.

గ్రామంలో దేవాలయాలు, స్కూళ్లు, ఖాళీ స్థలాల్లో వేలాది మెక్కలు నాటి యాభై ఏండ్ల కిందటే హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి జీళ్లచెరువు గ్రామం మెడలో పచ్చలహారం వేశారు. నాడు నర్సయ్య నాటిన మొక్కలు నేడు మహా వృక్షాలుగా ఎదిగాయి. భాగవతులు వారికి, గ్రామంలో డ్రామాలు, నాటకాలు నేర్చుకునే వారికి ఆయన తన సొంతింటిని ఇచ్చారు. ఇలా కాళా కారులను, కళారూపాలను అమితంగా గౌరవించి వారం దరికీ ఆత్మీయుడు అయ్యాడు. 1964లో రూ.700 తన సొంత డబ్బు ఖర్చుచేసి గ్రామంలోని కొలువై ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి గుట్ట చదును చేయిం చి, 16 తమ్మ గుంజలతో పందిళ్లు వేసి, 24గంటల నిర్వి రామ భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తుల మనోభా వాలను గౌరవించారు. అదే గుట్టకింది భాగంలో రెండు పందిళ్లు వేసి ప్రతీ శుక్రవారం రాత్రి హరికథలు చెప్పించేవారు.

**సనాతన సాంప్రదాయ హద్దులను చెరిపేసిన నేటి కందుకూరి మన నర్సయ్య..**

తొలుత శ్రీవేంకటేశ్వరస్వామి అంటే అత్యంత ప్రతీపాత్రునిగా ఉండే నర్సయ్య కాలానుగుణంగా అనేక సైన్స్ పుస్తకాలు అధ్యయనం చేసి సైన్స్‌పట్ల ఆకర్షితుడై దేవుని ఉనికిని ప్రశ్నించడం మొదలెట్టాడు. ఈ క్రమంలోనే సనాతన సాంప్రదాయాలను తప్పుపట్టి కులాల మధ్య అంతరాలకు ఉన్న సరిహద్దులను చెరిపేశాడు. గ్రామంలోని ఓ అనాథ మహిళకు వివాహం జరిపించి, కొత్త జన్మను ప్రసాదించాడు. దళితులను, గిరిజనులను గౌరవించాల్సిందేనని పట్టుపట్టేవాడు. గ్రామంలో అప్పటికి 5వ తరగతి వరకూ ఉన్న పాఠశాల స్థాయిని తొలుత ఏడు, ఆ తరువాత పదో తరగతి వరకూ గోపగాని సత్యం సహకారంతో అప్‌గ్రేడ్ చేయించాడు. అందుకోసం వడ్డీలకు డబ్బులు తెచ్చి మరీ ముగ్గురు ఉపాధ్యాయులతో ఉన్నత పాఠశాల మంజూరు చేయించారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పాఠశాల బాగోగులు చూసుకున్నారు. గ్రామంలో మూగజీవాలకు కూడా ఆస్పత్రి ఉండాలని పట్టుబట్టి గ్రామంలో పశువుల హాస్పిటల్ ఏర్పాటు చేయించారు. గ్రామంలోని రహదారులు, అంతర్గత సైడ్‌డ్రైన్లు, పక్కాఇండ్ల మంజూరీ చేయించడం, వాటిని పేదలు అనుభవించేలా వారిలో చైతన్యం కలిగించారు. గ్రామస్తులకు స్మశాన వాటిక ఉండాలని తలంచి, పట్టుబట్టి 4గ్రాక్టర్ల స్తంభాలు నిర్మించినా నర్సయ్యకు అనారోగ్యం వెంటాడటంతో అది నిలిచిపోయింది. గ్రామ దేవత బొడ్రాయిని నిర్మించడంలో నర్సయ్య ప్రధాన పాత్ర పోషించారు. గ్రామంలో ఉండేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన యాచకులు, సంచార జాతుల వారిని చేరదీసి వారందరికీ ఇంటి స్థలం ఇప్పించి వారికి స్థానికతతో పాటు సొంతింటి కలను నెరవేర్చారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక మంది ప్రముఖులతో, ఉద్దండులతో అంబాల నర్సయ్యకు మంచి పరిచయాలున్నాయి.

## మా ఇంటి స్థలం ఆయన ఇప్పించిందే...



మా పెద్దలు ఈగ్రామానికి వలసొచ్చినప్పుడు ఇంటి స్థలం ఇప్పించి, మాకు నిలవనీడ కల్పించింది నర్సయ్యగారే. ఆయన ఇలాంటి మేలు ఇంకా చాలా మందికి చేశారు. గ్రామంలో బడి, గుడి, హాస్పిటల్ ఇలా అనేక మైన కీలక విషయాల్లో నర్సయ్య తనవంతుగా కృషి చేసి తన పేరును సార్ధకం చేసుకున్నారు. సైన్స్‌ను గట్టిగా నమ్ముతారు. మూఢనమ్మకాలు అంటే ఆయనకు నచ్చదు.

**- ఎస్‌కే ఇక్బాల్ మియా, గ్రామస్తుడు**


## హైస్కూల్ నిర్మాణంలో ఆయన పాత్ర చాలా ఉంది...



జీళ్లచెరువు గ్రామంలో హైస్కూల్ రావడానికి నర్సయ్య పాత్ర అమోఘం. ఆయన కృషితోనే ఈ గ్రామానికి అప్పట్లో హై స్కూలు మంజూరు చేశారని గ్రామంలోని పెద్దలు చెపుతుంటారు. ప్రతీ సారీ ఆగస్టు15, జనవరి26న జరిగే జెండాపండుగల్లో తప్పకుండా పాల్గొంటారు. క్రమశిక్షణకు తొలిమెట్టు నర్సయ్య. ఆయన గురించిగ్రామంలో అనేక మంది గొప్పగా చెప్పుకుంటారు.

**- రామచంద్రుడు,**
**ప్రధానోపాధ్యాయుడు, జీళ్లచెరువు హైస్కూల్**

## గ్రామంలో ఎందరికో ఇండ్ల స్థలాలు ఇప్పించారు...



నర్సయ్య గారు ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనారిటీలకు ఎందరికో గ్రామంలో ఇండ్ల స్థలం ఇప్పించారు. కొందరిని గ్రామం నుండి తరిమి వేయాలని పెద్దలు తీర్మానం చేసినా వారిని చేరదీసి మనుషులంతా ఒకటేనని మెప్పించి వారిని గ్రామంలో స్థానం కల్పిం చారు. 90సంవత్సరాల వయసులోనూ భార్యభర్తలు ఎదుటివారిపై ఆధారపడకుండా జీవిస్తున్నారు.

**- ఐతగాని నాగేశ్వరరావు, జీళ్లచెరువు గ్రామస్తుడు**





### ఆధునిక యుగంలో

# పత్రికల స్వేచ్ఛకు ఆటంకం




**హైదరాబాద్, నవంబర్ 21, కెరటం న్యూస్**

ఆధునిక యుగంలో పత్రికల స్వేచ్ఛకు జర్నలిస్టుల హక్కులకు ఆటంకం కలుగుతుందని పలువురు సీనియర్ పాత్రికేయులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ద్వితీయ మహాసభల'లోగో' ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్, తిరుమలగిరి సురేందర్, ప్రజాశక్తి మాజీ ఎడిటర్ వినయ్‌కుమార్, ఇండియా టీవీ తెలంగాణ ఇన్చార్జి సురేఖ తదితరులు పాల్గొని మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ... సమస్యలు, అన్యాయాలు, పేద వర్గాలపై జరిగే వివక్షలపై వార్తలు రాసేందుకు విలేకర్లు వెనకడుగు వేయాల్సిన పరిస్థితులు తలెత్తడం బబాధకరమన్నారు ఈ ప్రభుత్వాల హాయంలో జర్నలిస్టులను, యూనియన్లను అణిచివేయబడుతున్నట్లు కనిపిస్తుందని పేర్కొన్నారు. దురదృష్టవషాత్తు మీడియాలో ఎడిటర్ల ఇన్వాల్ మెంట్ తగ్గి, యాజమాన్యాలది పెరిగిపోయిందన్నారు. దీంతో క్వాలిటీ కంటెంట్ లు రావడం లేదన్నారు. పెరిగిన డిజిటల్ జర్నలిజంలో మరింత బాధ్యతగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలకు కూడా మీడియా అంటే చిన్నచూపు కలిగే పరిస్థితికి వచ్చిందన్నారు. ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమం కొరకు యూనియన్లు పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ మద్ధతును కూడా గట్టుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..ఈనెల 27వ తేదిన హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అర్బన్, రూరల్ జర్నిస్టుల సమస్యలపై మహాసభలో చర్చించి జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా తీర్మానాలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య మాట్లాడుతూ..జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటం చేయాలన్నారు. జర్నలిస్టు సురేఖ మాట్లాడుతూ..మీడియాలో మహిళల ప్రాధాన్యత పెరగాలన్నారు. కొవిడ్ లాంటి పరిస్థితులు తలెత్తినా, జర్నలిస్టులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. యూనియన్లు కూడా ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. హెచ్‌యూజే అధ్యక్షుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలంటే టీడబ్ల్యూజేఎఫ్ మహ సభలను విజయవంతం చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచి దాదాపు 500మంది జర్నలిస్టులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ డబ్ల్యూ జే కార్యదర్శి పి ఆనందం, టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, రాంచందర్, హెచ్ యూ జే అధ్యక్షులు బి. అరుణ్ కుమార్, కార్యదర్శి బొల్లె జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంధ్ర నవీన్, కోశాధికారి బి రాజశేఖర్, నాయకులు కాలేబ్, మధుకర్, రామకృష్ణ, బాలు, క్రాంతి, మాధవరెడ్డి, కిరణ్

## చెరువుల్లో చేపపిల్లలు వదిలిన ఎంపిపి జెడ్పీటీసీ



**దుమ్ముగూడెం నవంబర్ 21 కెరటం న్యూస్ :**

మండలంలోని అచ్యుతాపురం, చిన్న నల్లబెల్లి, చిన్న గుబ్బలమంగి ప్రాజెక్ట్ లలో సోమవారం మత్యశాఖ ఆధ్వర్యంలో ఎంపిపి రేసు.లక్ష్మీ, జెడ్పిటీసీ తెల్లం.సీతమ్మ చేతుల మీదుగా 4లక్షల చేప పిల్లలను ఆయా చెరువుల్లో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలను చెరువులలో పెంచి మత్స్య సంపదని పెంపొందించాలని తద్వారా ఆయా గ్రామాల ప్రజలు ఆర్థిక పరిపుష్టని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అచుతపురం సర్పంచ్ కృష్ణ వేణి, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు,అధికార ప్రతినిధి ఎండీ జాని పాషా,మద్ది, రాము,యంబడి,అర్జున్,అల్లాడి వెంకటేష్, జీలకర్ర గంగరాజు, జంగిడి,రాము పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన

### టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తెల్లం వెంకట్రావు

**దుమ్ముగూడెం. నవంబర్ 21 కెరటం న్యూస్:**

ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ఆరోగ్యన రక్షణ కోసం తన నిధులనుండి ఇచ్చే సహాయాన్ని ప్రతీ ఒక్కరు పొందవచ్చునని టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి డా. తెల్లం. వెంకట్రావు తెలిపారు. సోమవారం లక్ష్మీనగరం లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా.కాంతారావు సిఫారసుతో టిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దుకూరి. సంకీర్తి నాయనమ్మ ముంద్రు. శేశారత్నం కి ఆపరేషన్ జరగ్గా వైద్య ఖర్చులకై ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా రూ.59.500 రూపాయలు మంజూరి కాగా, ఆ చెక్కుని డా. తెల్లం. వెంకట్రావు చేతుల మీదుగా సోమవారం వారికి అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అన్నె. సత్యనారాయణ మూర్తి, జెడ్పిటీసీ తెల్లం. సీతమ్మ, ప్రధాన కార్యదర్శి కణితి.రాముడు, అధికార ప్రతినిది ఎమ్ డి జానీపాషా, ప్రచార కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దామర్ల. శ్రీనివాస్, తోట.రమేష్, కార్యదర్శి జుంజూరి. జయసింహ, మోత్కూరి. శ్రీకాంత్, మద్ది. రాము, అయ్యపురెడ్డి శ్రీధర్, ఖాదర్ బాషా, నాయకులు పోడియం. సుబ్బారావు, జీలకర్ర. గంగరాజు, డేగల. రవి, ఏసు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆర్డీవో ను కలిసిన టీఎన్జీవో నాయకులు

**భద్రాచలం కెరటం న్యూస్**

టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ దేక్క నరసింహారావు మరియు సెక్రెటరీ గగ్గురి బాలకృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీస్ భద్రాచలం నందు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి రత్న కళ్యాణి కి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉద్యోగం ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, అందునా భద్రాచలం నందు ఒత్తిడితో కూడుకొని ఉంటుందని, ఇట్టి బాధ్యతకు వారు వన్నె తీసుకొస్తారని, అదేవిధంగా ఉద్యోగస్తులు ఎప్పుడు అందుబాటులో తమరు వెంటే ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంగ ఆర్డిఓ టీఎన్జీవో ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇటు భద్రాచలం ప్రజలకు అటు ఉద్యోగస్తులకు అందరికీ అందుబాటులో ఉంటానని, శక్తివంచన లేకుండా పనిచేసే భద్రాచలానికి మంచి పేరు తీసుకురావడానికి ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్ మరియు నాలుగో తరగతి ఉద్యోగస్తుల జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా మాట్లాడుతూ భద్రాచలంలో ఉద్యోగం చేయటం ఎంతో పుణ్యంతో కూడుకొని ఉంటుందని, ఇక్కడ మొదటి ఉద్యోగంగా



చేరిన వారు అనేకమైన ఉన్నత స్థానాల్లో రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్త అధికారులుగా సేవలందిస్తున్నారని, అంతేకాక ఈ జిల్లా ఉద్యోగస్తులు నియమ నిబంధనలతో పనిచేస్తారని, అధికారులకి, ప్రజలకు అన్నివేళ అందుబాటులో ఉంటమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పడిగ నరసింహారావు, మఠంఅనిల్ కుమార్, గాంధీ అపర్ణ లింగమూర్తి అంజిబాబు ఆనంద్ రమేష్ నాగేశ్వరరావు సీతారాములు అన్వర్ వెంకటేష్ తో పాటు రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొన్నారు.




# కేజీబీవీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

**భద్రాచలం కెరటం న్యూస్**

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీ) కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి, బోధన మరియు బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేజీబీవీ లలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థుల సమస్యలపై నిర్వహిస్తున్న మొదటి దశ నిరసన కార్యక్రమంలో భాగంగా, ఈరోజు భద్రాచలం కేజీబీవీ ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియజేయడం జరిగింది. నిరసన అనంతరం వారు మాట్లాడుతూ, ఈనెల 26న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసనను, వచ్చేనెల మూడవ తేదీన విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ ముందు నిరస న కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిబ్బందిని కోరారు.కేజీబీవీ బోధన మరియు బోధనీతర సిబ్బంది గురుకులం స్థాయిలో విధులు నిర్వహిస్తున్నందున వారితో సమానంగా అన్ని రకాల సెలవులను, హెల్త్ కార్డులను అనుమతించాలని, పని ప్రదేశాలలో మహిళా ఉపాధ్యాయులను రాత్రి విధులనుండి తొలగించి మ్యాట్రిన్లను నియమించాలని, కళాశాలలుగా ఉన్నతీకరించిన కేజీబీవీ లలో అదనపు సిబ్బందిని, ఖాళీగా ఉన్న పోస్టులలో బోధన బోధనేతర సిబ్బందిని నియమించాలని, విద్యార్థులకు సరిపడా గదులు, ఫర్నిచర్, యూనిఫామ్ లు. ఈ కార్యక్రమంలో బోధన బోధ నేతల సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# ఎంపీ నామ అంటేనే భరోసా



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పేదలకు ఏ కష్టమొచ్చినా నేనున్నాంటూ ఎంపీ నామ పేదలకు అభయం ఇచ్చి, భరోసా కల్పిస్తూ పెద్ద ఎత్తున ఆర్థిక చేయూతనందిస్తున్నారని జిల్లా రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన సల్లూరి నర్సింహారావు కుడి చేతి భుజం కండ తెగిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింహారావు ఇందుకు సంబంధించి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు డాక్టర్లను సంప్రదించారు. చికిత్స కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పడంతో వైద్య ఖర్చుల కోసం ఎంపీ నామను ఆశ్రయించారు. నామ వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి లక్ష రూపాయల విలువైన ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కును సోమవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నల్లమల చేతుల మీదుగా నర్సింహారావు కుమారుడు సల్లూరి చందర్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఎంపీ నామ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలను పెద్ద ఎత్తున ఆదుకుంటూ పేదింటి పెద్దన్నగా పేరుగాంచారని అన్నారు." నాకు కష్టమొచ్చింది.. ఆదుకోండయ్యా!.. " అని కోరగానే నామ సత్వరమే స్పందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా సీఎంఆర్ఎఫ్ పథకానికి సంబంధించి దరఖాస్తు రాగానే వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ సాధ్యమైనంత త్వరగా పేదలకు సాయం అందేలా చూస్తున్నారని నల్లమల అన్నారు. ఈ కార్యక్రమంలో బాణాపురం ఎంపిటిసి పచ్చా సీతారామయ్య, టీఆర్ఎస్ కూసుమంచి మండల మహిళా అధ్యక్షురాలు తిప్పన అలివేలమ్మ, వేంసూరు మండలం రామన్నపాలెం సర్పంచ్ షేక్ నాగుల్ మీరా, షేక్ అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర



**వేంసూరు, కెరటం న్యూస్**

వేంసూరు మండలం, లచ్చన్నగూడెం పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతుల పండించిన ధాన్యం కొనుగోలు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని మద్దతు ధర కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు.

# గుంటు మల్లేశ్వరుడిని దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కార్తీక మాసం చివరి సోమవారం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముక్కంటిశుడిని దర్శించుకున్నారు. నగరంలోని పురాతన స్వయంభూ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన సతీసమేతంగా సందర్శించారు. తొలుత ఆలయ సిబ్బంది, పాలకవర్గం ఎంపీ దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం జరిపారు. దర్శనానంతరం రవిచంద్ర దంపతులకు ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ అభిషేక ప్రియుడైన మల్లేశ్వరుడిని కార్తీక మాసంలో సోమవారం దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి యేటా కార్తీక మాసంలో గుంటు మల్లేషుడిని దర్శించుకోవడం ఆనవాయితీగా పెట్టుకున్నానని, ఆ క్రమంలోనే ఈశ్వరుడి సన్నిధి కి వచ్చానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చుండూరు రామ కోటేశ్వరరావు, చైర్మన్ గుండు లక్ష్మినారాయణ, కమిటీ సభ్యులు ఆకుల సతీష్, ఆత్మకూరి వెంకటరామారావు పాల్గొన్నారు.



# యువకులు అన్ని రంగాల్లో రాణించాలి

## భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్



**దుమ్ముగూడెం నవంబర్ 21 కెరటం న్యూస్:**

ఏజెన్సీ ప్రాంత యువత అన్ని రంగాలలో రాణించాలని భద్రాచలం ఏ ఎస్ పి రోహిత్ రాజ్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములకపాడు క్రీడా మైదానంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ వాలీబాల్ క్రీడా పోటీలలో 50 టీమ్ లు పాల్గొనగా ఈ పోటీలలో మొదటి బహుమతిని కొత్త మారెడు బాక, రెండవ బహుమతిని కోయ నరసాపురం, మూడవ బహుమతిని చిన్న బండిరేవు టీం లు గెలుపోందాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభను చాటి తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించకుండా తమ అమూల్య భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంత యువకులకు చదువుతో పాటు తమ ప్రతిభను బయటకు తీసుకొచ్చే విధంగా ఈ క్రీడా పోటీలను పోలీసు శాఖ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా మరెన్నో కార్యక్రమాలను ఏజెన్సీ ప్రాంత వాసుల కొరకు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ క్రీడా పోటీలను ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసు అధికారులను సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేసు లక్ష్మీ జెడ్పిటిసీ తెల్లం సీతమ్మ దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, ఎస్సై రవి ఏ ఎస్ ఐ సత్యనారాయణ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.